గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేద్దాం

సత్యవేడు: మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సచివాలయ సిబ్బంది, సర్పంచులు కృషి చేయాలని నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవి రెడ్డి అన్నారు. మండలవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. 'స్వచ్ఛతా హి సేవ'ను విజయవంతం చేయాలని కోరారు.

నారాయణవనంలో..

నారాయణవనం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శారద, కార్యదర్శి షణ్ముగం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గత ఏడాది ఆదాయ, వ్యయాలను నివేదించారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలని సూచించారు. వైస్ ఎంపీపీ శివశంకర్, మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.





బాపూజీకి ఘన నివాళి


తొట్టంబేడులో గాంధీ విగ్రహం వద్ద..


శ్రీకాళహస్తి బాలికల ఉన్నత పాఠశాలలో..


ఏర్పేడులో..

శ్రీకాళహస్తి/రేణిగుంట/రేణిగుంట/తొట్టంబేడు (శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట మండలవ్యాప్తంగా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.అలాగే కొన్ని ప్రాంతాల్లో ఆయన విగ్రహానికి కూడా పూలమాలలు వేసి స్మరించారు. వారి ఆశయాల బాటలో అందరూ పయనించాలన్నారు. నగరివీధిలో మహాత్మాగాంధీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి న్యాయస్థాన భవనంలో న్యాయమూర్తులు బేబీ రాణి, కృష్ణప్రియ, పురపాలకసంఘ కార్యాలయంలో కమిషనర్ రమేష్‌బాబు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బుజ్జిరెడ్డి, వైస్‌చైర్మన్ లక్కమనేని కృష్ణ, శ్రీకాళహస్తి బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా స్కౌట్స్, రామలింగాపురం, భైరవ ఎస్టీకాలనీల్లో 'యువనేస్తం' ఆధ్వర్యంలో, రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నగేషం, వైస్ ఎంపీపీ సుజాత, ఏర్పేడులో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షుడు మణి, సీఈఓ చిరంజీవిరెడ్డి, డైరెక్టర్లు, ఆయా పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, పార్టీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు, పలువురు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: స్థానిక గాంధీనగర్‌లోని మహాత్ముడి విగ్రహానికి సింగిల్‌విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్ర రెడ్డి, సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు మధుసూదన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

వరదయ్యపాళెం: రామిరెడ్డిపాళెం గిరిజనకాలనీలో డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు గాంధీ చిత్రపటానికి గ్రామస్తులతో కలసి పుష్పాంజలి ఘటించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల, బుచ్చినాయుడుకండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో గాంధీ జయంతి నిర్వహించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, సంజీవయ్య, ఆనందయ్య, పీపీటీ ట్రస్ట్ మండల కోఆర్డినేటర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నాగలాపురం: టవర్ క్లాక్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి సర్పంచ్ సుధా చిన్నదొరై ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాగలాపురం మండల అధ్యక్షుడు అపరంజిరాజు, ఎంపీపీ సింధు, వైస్ సర్పచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

నారాయణవనం: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం 18 మంది పంచాయతీ కార్మికులను, ఐదుగురు పంపు ఆపరేటర్లను ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సర్పంచ్ శారద శాలువలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. వారికి రెయిన్ కోట్‌లను అందజేశారు. వైస్ ఎంపీపీ శివశంకర్, ఉపసర్పంచ్ పద్మావతి, మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




వరదయ్యపాళెం: రామిరెడ్డిపాళెం గిరిజనకాలనీలో.., నారాయణవనంలో కార్మికులకు సన్మానం, బీఎన్‌కండ్రిగ: పల్లమాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



విజయమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

బుచ్చినాయుడుకండ్రిగ: గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ప్రజలకు వైఎస్సార్‌సీపీకి వారధిగా, పార్టీ అభ్యున్నతి కోసం నిర్మాణాత్మకంగా పని చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం ఆయన 'మా నమ్మకం నువ్వే జగన్', 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమంపై గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, నాయకులకు ఒక రోజు శిక్షణ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, అర్హుల చెంతకు పథకాలను చేర్చడం, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం క్రియాశీలకంగా పనిచేయాలని మార్గదర్శనం చేశారు. పార్టీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రతిమ, ఏఎంసీ చైర్‌పర్సన్ సంధ్య, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు మణి నాయుడు, గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడిగురునాథం, నాయకులు సుందర్‌రెడ్డి, గురవయ్య, కారణి హరిబాబు, అజయ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రవి, పుట్టయ్య, సంజీవయ్య, హరిప్రసాద్, ఇమామ్‌బాషా పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

వరదయ్యపాళెం: మసీదుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ బాషా తెలిపారు. సోమవారం ఆయన సత్యవేడు మండలం దాసుకుప్పంలో ని మసీదు, మదరసాలను సందర్శించారు. అక్కడ స్థానిక ముస్లిం మైనారిటీలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అబ్దుల్, నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీ లతీఫ్, దాసుకుప్పం మసీదు మతపెద్దలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ వి.గంగపూర్వలా, ఉత్తరప్రదేశ్‌లోని మధుర పీఠాధిపతి అజోక్షజానంద్‌స్వామి వేర్వేరుగా దర్శించుకున్నారు.





